# COVID-19 Survey Conducted in Dravidian University - Adopted Village – Cheekati palle – Day 4

## ద్రావిడ విశ్వవిద్యాలయ దత్తత గ్రామాల్లో నాల్గవ రోజు కొనసాగిన కోవిడ్-19 అవగాహన సర్వేలు

తేది:17.07.2020

యుజిసి, న్యూఢిల్లీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కోరిక మేరకు ద్రావిడ విశ్వవిద్యాలయ దత్తత గ్రామాల్లో కోవిడ్-19పై అవగాహన సర్వేలు నాల్గవ రోజు కొనసాగింది. వర్శిటీ నియమించిన పరిశోధనా బృందం శుక్రవారం గ్రామాల్లో సర్వే కొనసాగించింది. ఇందులో భాగంగా చీకటిపల్లె గ్రామంలో సర్వేను నిర్వహించారు. ఈ సర్వే ద్వారా గ్రామస్థుల నుండి కోవిడ్-19పై వారికి గల అవగాహన స్థాయిలను పరిశీలించడమే గాక, ఉద్యోగ, ఆహారభద్రత, కుటుంబ భద్రత, విద్య, భౌతిక మరియు మానసిక ఆరోగ్యం మొదలైన అంశాలలో గ్రామస్థులు ఎలాంటి సవాళ్ళను ఎదుర్కొంటున్నారు, వాటిని అధిగమించడానికి ఏ విధమైన వ్యూహాలను / మార్గాలను అనుసరిస్తున్నారు అనే సమాచారాన్ని కూడా సేకరిస్తున్నారు. సమాచారం అందించిన వారికి మాస్కులను పంచిపెట్టి వాటియొక్క ప్రాధాన్యతను కూడా తెలియజేశారు. ఈ సర్వే ద్వారా కరోనా వైరస్‌కు సంబంధించిన ఎన్నో తెలియని విషయాలను ముఖాముఖి మాట్లాడడం ద్వారా తెలుసుకున్నామని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పరిశోధనా బృందం సభ్యులు డా.కిషోర్, డా.మారియప్పన్, డా.వి.పళని, డా.ప్రసాద్‌నాయక్, డా.శోభారాణి, డా.శైలమ్మ, యుబిఎ కోఆర్డినేటర్ డా.యశోద, చీకటిపల్లె పంచాయితీ కార్యదర్శి నళిని, సంక్షేమ మరియు విద్యా సహాయకులు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.






DRAVIDIAN UNIVERSITY
UNNAT BHARAT ABHIYAN
DRAVIDIAN UNIVERSITY
AWARENESS SURVEY ON
COVID -19
IN THE ADOPTED VILLAGES